800) లలిత

ప॥ ఎందరి వలపించెనో యంటనింట। చిందుల పాటలు వింట సిరులు చేకొంట॥

చ॥ తుంగభద్ర యేటికాడ తోరమైనకొండనీడ। రంగుమీరి పైడి గోడ రాతిమేడ।
అంగడి నున్నాడు చూడ నదివో పెడతల। చుంగుల పించెపు గూడ చుట్టు బాగతోడ॥

చ॥ పండరంగినుండి వచ్చి పామరుల నెల్లమెచ్చి। యెండలేని నీడలోన యెచ్చి యెచ్చి।
వెండి బైడిదడంబడ విభవాలబ్రొద్దు పుచ్చి। కొండనుచు వరములు కోరికలిచ్చి॥

**********************************************************************************************************



**********************************************************************************************************

చ॥ చక్కని యావిట్టలుండై జవ్వనాన జెలువుండై। పక్కనున్న సతితోడ బ్రబలుండై।
మక్కువ వేంకటగిరి మాయధారి దేవుండై। యెక్కడా నెదురులేక యీడ నున్నాడిదివో॥